క్లుప్తంగా

తిమ్మగురుడు స్వామికి ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న సతీష్, కోట్ల హర్ష

గూడూరు: పట్టణంలో తిమ్మగురుడు స్వామి ఉత్సవాల సందర్భంగా స్వామివారిని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ శనివారం దర్శించుకున్నారు. వారికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి మూల విగ్రహాన్ని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పీఎస్ అస్లామ్, నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు, ఎస్‌ఈ భాస్కర్, పి.రామాంజనేయులు, జె.ఆబేల్, మల్లాపురం మద్దిలేటిరెడ్డి, మునుగాల సర్పంచ్ రామాంజనేయులు, దస్తగిరి, కుమార్, కలాం, బజారి, విజయుడు ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



గూడూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

గూడూరు: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, ఆదిమూలపు సతీష్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ పీఎస్ అస్లామ్ ఓటర్లను కోరారు. గూడూరు పట్టణంలోని 18,19వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. మరింత మేలు జరగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కౌన్సిలర్లు కలాం, షేక్‌షావలి, టీచర్ కిషోర్, మదార్, కుమార్, నాయకులు జె.ఆబేల్, పత్తి రంగడు, సత్యాలు, చికన్ వలి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగనన్న



ఓటు వేయాలని కోరుతున్న మాధవీలత

కల్లూరు: సంక్షేమ సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న నిలిచారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కుమార్తె కాటసాని మాధవీలత అన్నారు. శనివారం కల్లూరు అర్బన్ 26వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్‌రెడ్డిని, నంద్యాల ఎంపీగా పోచా బ్రహ్మానందారెడ్డిని గెలిపించాన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దండు లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

కల్లూరు: కల్లూరు అర్బన్ 36 వార్డు పరిధిలోని రాజీవ్ గృహకల్ప క్వార్టర్స్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని సీపీఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్ అన్నారు. శనివారం సీపీఎం నాయకులు రాజీవ్ గృహకల్పలో ఎన్నికల ప్రచారం చేశారు. తనను గెలిపిస్తే రాజీవ్ గృహకల్ప కాలనీతో పాటు కల్లూరు అర్బన్ వార్డుల సమస్యలను పరిష్కారిస్తామన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో తనతో పాటు కాంగ్రెస్ నంద్యాల ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మి నరసింహ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. గోవిందు, షరీఫ్, భాస్కర్, సత్యం, జమ్మన్న పాల్గొన్నారు.

తలుపు తట్టి సంక్షేమం అందించాం

కల్లూరు: ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపుతట్టి సంక్షేమం అందించామని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం బస్తిపాడులో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ చేసిన మంచిని వివరించారు. కులమతాలు, వర్గాలు, రాజకీయాలు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా గ్రామాల్లోనే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజల చెంతకే పాలన అందించారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో పాణ్యం అసెంబ్లీ, నంద్యాల పార్లమెంట్‌లో వైఎస్సార్‌సీపీ జెండా మరోసారి ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. మరోసారి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందారెడ్డిని గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే కల్లూరు అర్బన్ 29వ వార్డులోని విజయనగర్ కాలనీ, సాయినాథ్‌నగర్, సప్తగిరి కాలనీల్లో కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు.

జగన్‌తోనే పారదర్శక పాలన

- వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమం
- మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవండి
- మరోసారి చంద్రబాబు మాయలో పడొద్దు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డితో కరచాలనం చేస్తున్న అభిమానులు

ఓర్వకల్లు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పారదర్శక పాలన చేశారని.. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించారని.. అన్ని వర్గాలకు మేలు జరిగాయని.. ఊర్లు బాగుపడ్డాయని పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం మండలంలోని ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, ఎన్ కొంతలపాడు, సాయంత్రం పూడిచెర్ల, హుసేనాపురం గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సువర్ణ పాలనను గుర్తించి మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. అర్హతగల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో చేసి మరోసారి మోసపోవద్దని కోరారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఆయనకు ప్రజలు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. ఆయన కథ ఏంటో 2014లోనే ప్రజలకు తెలిసొచ్చిందని తెలిపారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. రైతులు, పొదుపు మహిళల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి వారిని మోసం చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మరోసారి ఆయన మాటలకు మోసపోవద్దని సూచించారు. పరిశ్రమలో భూములు కోల్పోయిన రైతులకు గత టీడీపీ హయాంలో కేవలం రూ.4 లక్షల పరిహారం చెల్లిస్తే, మన ప్రభుత్వం వచ్చాక రూ.7.50 లక్షల పరిహారం చెల్లించామని తెలిపారు. ఆయా గ్రామాల్లో పొలం రస్తాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించినట్లు చెప్పారు. ఉప్పలపాడులో సుమారు రూ.కోటితో తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. మరో రూ.75 కోట్లతో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ భవనాలు నిర్మించిన ఘనత తమదేనన్నారు. గుట్టపాడు వద్ద స్థాపిస్తున్న అతిపెద్ద జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్‌లో భూములు కోల్పోయిన గుట్టపాడు, ఎన్ కొంతలపాడు గ్రామాల్లో అర్హతగల ప్రతి బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించడమే కాకుండా పునరావాసం కింద ఇళ్ల పట్టాలను పంపిణీ మంజూరు చేశామని తెలిపారు. ఇంత మేలు చేసిన తమకు ఓట్లు వేస్తారో? ప్రజల మేలును చూసి జీర్ణించుకోలేని వ్యక్తులకు ఓటేస్తారో? ప్రజలే నిశ్చయించుకోవాలన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. స్థానిక నేత దస్తగిరి ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు పింజరి దస్తగిరి, ఉసేన్, నారాయణ, మహబూబ్ బాషా, మహ్మద్‌హుసేన్, బుడ్డ సాహెబ్, బాలరాజు, రంగనాయకులు, చిన్న రంగస్వామికి ఎమ్మెల్యే కాటసాని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

చంద్రబాబు అంటేనే మోసం

అధికారం కోసం చంద్రబాబు చెప్పే మాయమాటలు విని మోసపోవద్దని తెలిపారు. పదవుల కోసం ఎవరి కాళ్లయినా పట్టుకునే నైజం చంద్రబాబుదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే జనసేన, బీజేపీతో జతకట్టారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరువు విలయతాండం చేస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నూరు సంజీవరెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పద్మనాభరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాగతిరుపాలు, మైనార్టీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్‌బాషా, సర్పంచ్‌లు శకుంతలమ్మ, అయ్యస్వామి, మధుకేశన్న, లలితమ్మ, ఎంపీటీసీ సభ్యులు సరోజమ్మ, పుల్లయ్య, లక్ష్మీదేవి, నాయకులు బొమ్మన రామిరెడ్డి, నాయకంటి మదన్‌గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సుబ్బరాయుడు, దస్తగిరి, శివశంకరప్ప, ఎల్లారెడ్డి, కుమ్మరి మద్దయ్య, మాధవస్వామి, మహేశ్వర రెడ్డి, సోమశేఖర్‌నాయుడు, జీకే వెంగన్న, రామేశ్వరరెడ్డి, చిన్న అయ్యన్న, గోపా రమణారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



కోడుమూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి

- ఏడాదిలోగా కోడుమూరు నీటి సమస్యకు పరిష్కారం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, కోట్ల హర్ష
- కోడుమూరులో జోరుగా ఎన్నికల ప్రచారం



ఓటు అభ్యర్థిస్తున్న సతీష్, కోట్ల హర్ష

కోడుమూరు రూరల్: జగనన్నను మరోసారి గెలిపించుకుంటేనే రాష్ట్రంలో సంక్షేమం..అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం కోడుమూరులో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. గత టీడీపీ హయాంలో ఏ పథకం పొందాలన్నా జన్మభూమి కమిటీల సిఫార్సు అవసరమయ్యేదని గుర్తు చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. అర్హత ఉంటే చాలు ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందుతున్నాయని తెలిపారు. అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, భవిష్యత్‌లో మరిన్ని పథకాలు పొందాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పటిలాగే ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని.. ఆయన మాటలు నమ్మితే మళ్లీ కష్టాలు తప్పవన్నారు. అన్ని వర్గాలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ప్రస్తుతం పేదలకు, పెత్తందారుల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఒకవైపు విశ్వసనీయత, మంచి, నమ్మకం .. మరోవైపు కుట్రలు, మోసం, వంచన ఉందని.. ప్రజలు ఏ వైపు ఉంటారో నిర్ణయం తీసుకోవాలని కోరారు. కోడుమూరులో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.27కోట్లతో జీడీపీ నుంచి పైపులైన్ నిర్మాణం ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఏడాదిలోగా పనులు పూర్తి చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ మాదులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, నాయకులు ప్రవీణ్‌కుమార్, షాజిత్‌ఆలీ, మల్లారెడ్డి, లింగన్న, రాఘవేంద్ర, మగ్బుల్, రవిబాబు, రవికుమార్‌రెడ్డి, లింగమూర్తి, కేశన్న, చంద్ర, దానకర్ణ, శాశావలి, విష్ణుదాసు, డిష్ రవి, మధు, మాసుమ్, వీర తదితరులు పాల్గొన్నారు.



కొండపేటలో ఓటు అభ్యర్థిస్తూ..

రమణీయం.. తిమ్మగురుడి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

గూడూరు: పట్టణంలో తిమ్మగురుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సంపూర్ణ రథోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తుల జయ జయ ధ్వానాలు, మేళతాళాల నడుమ జై తిమ్మగురుడు స్వామి అంటూ రథం ముందుకు కదిలింది. అంతకుముందు స్వామివారి ఉత్సవ విగ్రహానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి రథంపై కొలువుదీర్చారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ మాజీ సభ్యులు ఎస్‌ఈ భాస్కర్, పి.రామాంజనేయులు, ఈట గుర్రెడ్డి రథానికి పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గూడూరు, కోడుమూరు, సి.బెలగల్ ఎస్ఐలు హనుమంతప్ప, నరసింహులు, రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాటసానిని గెలిపించుకుందాం



పాణ్యంలో ప్రచారం చేస్తున్న నాయకులు

పాణ్యం: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, పీపీ బద్రినాథ్ రావు అన్నారు. శనివారం పాణ్యంలోని గడ్డంపేట కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. పేదలకు సంక్షేమ పథకాలు, కార్పొరేట్ వైద్యం, పిల్లలకు ఇంగ్లీష్ మీడియం బోధన అందుతోందన్నారు. కో–ఆప్షన్ సభ్యుడు జాకీర్ ఉసేన్, సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, టైలర్ బాషా, ఎల్లగౌడ్, బాబు, రాజన్న, చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు



బీ.క్యాంపు బాయ్స్ హైస్కూల్‌లోని ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాట్లపై ఆరా తీస్తున్న జేసీ

కర్నూలు(సెంట్రల్): బీ.క్యాంపు బాయ్స్ హైస్కూల్ కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన పాణ్యం ఫెసిలిటేషన్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు నియోజకవర్గ ఆర్వో/జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. శనివారం ఆమె ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాణ్యం నియోజకవర్గంలో ఇతర జిల్లాలకు సంబంధించిన వారు కాకుండా 3,926 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో పీఓలు/ఏపీఓలు 1,088 మంది, ఓపీఓలు 1,506, పోలీసులు 599 మంది, అత్యవసర సేవలు కింద 250 మంది, ఇతర పోలింగ్ విధుల కింద 446 మంది, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికుల కేటగిరిలో 37మంది ఉన్నారన్నారు. వీరి కోసం మొత్తం 6 కౌంటర్లను ఏర్పాటు చేస్తామని, మే 6, 7, 8 తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీలు చూసుకొని పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పాణ్యంలో హోం ఓటింగ్ కోసం 159 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆమె వెంట కల్లూరు తహసీల్దార్ మునివేలు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవల కింద పనిచేసే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోడుమూరు ఆర్వో, కర్నూలు ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి కోరారు. బుధవారం ఆయన కర్నూలులోని కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కంట్రోల్ రూమ్ సమీపంలోని టౌన్ మోడల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.

ఒకే ఒక్కడు

- 1,161 మంది ఓటర్లలో ఒక్కరే హోమ్ ఓటింగ్‌కు అర్హత
- రేపు ఓటు వేయనున్న గొల్లలదొడ్డి వాసి లక్ష్మన్న



హోమ్ ఓటింగ్‌కు అర్హత సాధించిన లక్ష్మన్న వివరాలు తీసుకుంటున్న బీఎల్వో లింగేష్

సి.బెళగల్: మండల పరిధిలో ఇంటి నుంచి ఓటు వేసే (హోమ్ ఓటింగ్) ఒకే ఒక్క ఓటరుగా గొల్లలదొడ్డి గ్రామానికి చెందిన కురువ లక్ష్మన్న నిలిచారు. ఈ ఎన్నికలో వయోవృద్ధులు, దివ్యాంగుల ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసే సదావకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) కల్పించింది. హోమ్ ఓటింగ్‌కు 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, సదరం సర్టిఫికెట్‌లో 40 శాతం వికలత్వం కలిగిన దివ్యాంగ ఓటర్లు అర్హులుగా పేర్కొంది. మండలంలోని 49 పోలింగ్ కేంద్రాల్లో 233 మంది వయోవృద్ధులు, 928 మంది దివ్యాంగులు సహా మొత్తం 1,161 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే బీఎల్వోలు ఇంటింటికి తిరిగి హోమ్ ఓటింగ్ జాబితాలో ఉన్నవారి అర్హతలను పూర్తిగా తనిఖీ చేశారు. అర్హులైన వారి నుంచి 12డీ ఫారంతో పాటు వారి అనుమతి దరఖాస్తులను తీసుకున్నారు. అయితే ఇంటి నుంచి ఓటువేసే అర్హులు, అనర్హుల జాబితాలను బీఎల్వోల జిల్లా ఉన్నత అధికారులకు అందజేశారు. గొల్లలదొడ్డి చెందిన 56 ఏళ్ల కురువ లక్ష్మన్న పదేళ్ల క్రితం ప్రమాదంలో వెన్నెముక విరిగి లేవలేని స్థితిలో వందశాతం దివ్యాంగుడిగా ఉన్నారు. హోం ఓటింగ్‌పై సర్వే చేపట్టిన బీఎల్వో (వీఆర్వో) లింగేష్ కురువ లక్ష్మన్న ఫారం –12డీతో పాటు అతడి అనుమతి పత్రాన్ని ఏఈఆర్వో, తహసీల్దార్ అనుపమకు సమర్పించారు. దీంతో మండలంలో గొల్లలదొడ్డి లక్ష్మన్న ఇంటి దగ్గర ఓటు వేయనున్న ఒకే ఒక్కడిగా నిలిచారు. కాగా ఈనెల 6వ తేదీ లక్ష్మన్న ఓటు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ఎన్నికల్లో లబ్ధి కోసమే తప్పుడు కథనాలు



బెల్లం మహేశ్వర్‌రెడ్డి

కల్లూరు: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో టీడీపీకి లబ్ధి చేకూర్చేందుకే పచ్చ పత్రిక తప్పుడు కథనాలను ప్రచురిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చూస్తోందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్కు స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి స్థానిక నాయకులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అవి 2004లో అప్పటి కర్నూలు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేసిన గుడిసెలు అన్నారు. అన్నారు. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజన వల్ల కల్లూరు గ్రామీణ, కల్లూరు అర్బన్ ప్రాంతాలను పాణ్యం నియోజకవర్గంలో కలిపారన్నారు. గుడిసెలు కొట్టాలు వేసుకున్న వారికి పునరావాసం కల్పించి పార్కును ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. కాలనీ వాసులు బృందంగా ఏర్పడి ఇళ్లకు వెళ్లి ఓటీ యొద్దని విజ్ఞప్తి చేస్తుండడం కూడా ఒట్టిదేనన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ వాసులతో పాటు 19వ వార్డులోని వివిధ కాలనీల ప్రజలందరూ వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు



ఇనగండ్లలో దాడి వివరాలు తెలుసుకుంటున్న సీఐ

సి.బెళగల్: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించినా.. అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని కోడుమూరు సీఐ మన్సూరుద్దీన్ అన్నారు. శనివారం సి.బెళగల్ మండల పరిధిలోని ఇనగండ్ల గ్రామంలో ఎస్ఐ తిమ్మారెడ్డితో కలిసి పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమయ్యారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగేందుకు, ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు గట్టి భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రజలకు రక్షణగా ఉంటారన్నారు. అనంతరం గ్రామంలోని పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. శుక్రవారం రాత్రి టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై చేసిన దాడి గురించి ఆరా తీశారు. గొడవలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని.. ఇలాంటివి పునరావృతం కాకుండా అందరూ సంయవనం పాటించాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం



ఓటు వేయాలని వృద్ధుడిని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సి.బెళగల్: మండల పరిధిలోని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. సి.బెళగల్‌తో పాటు కంబదహాల్, గొల్లలదొడ్డి, క్రిష్ణదొడ్డి, బ్యాతోలి, కొండాపురం, పలుకుదొడ్డి, సంగాల, గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, సతీష్‌ను గెలిపించాలని కోరారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే ఈ నెల 13వ తేదీ జరిగే పోలింగ్ రోజున ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్ఎం బాషా, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ముల్లా హారున్, నాయకులు బాయికాటి మద్దిలేటి, ముందరింటి వెంకటేష్, గోపాల్, రామకృష్ణ, చిన్న మద్దిలేటి, లచ్చప్ప, వేణుగోపాల్‌రెడ్డి, రాజశేఖర్ ఆచారి, ఉమామహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గిరిజన గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం

పాణ్యం: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణానాయక్ తెలిపారు. మూడో తరగతిలో 40 సీట్లు ఉన్నట్లు చెప్పారు. అందులో ఎస్టీలు–30, ఎస్సీలు–05, బీసీ–02, ఓసీ–01, ఇతరులకు–02 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. 4వ తరగతిలో 26 సీట్లు, 5వ తరగతిలో 26 సీట్లు, 6వ తరగతిలో 21 సీట్లు, 7వ తరగతిలో 9 సీట్లు, 8వ తరగతిలో 8 సీట్లు, 9వ తరగతిలో 15సీట్లు ఉన్నాయని వెల్లడించారు. నాలుగు ఆపై తరగతుల బ్యాక్‌లాగ్ సీట్లు కేవలం ఎస్టీ విద్యార్థులకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9959758919 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

గోనెగండ్ల: మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామానికి చెందిన బోయ లక్ష్మి (34) కడుపునొప్పి తాళలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. గ్రామానికి చెందిన బోయ లక్ష్మి, భర్త వెంకటేష్ గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. లక్ష్మి కొద్ది రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. జీవితంపై విరక్తి చెంది శనివారం తెల్లవారుజామున ఇంట్లో పైకప్పుకు ఉన్న కొక్కేనికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.